

# సఖ్యత

'శిరీష'

"ఇన్ని మాటలెందుకు మాణిక్యం! నువ్వు రేపట్నుంచి పనిలోకి రానక్కర్లేదు.... ప్రొద్దున్నే వచ్చి జీతం తీసుకొని వెళ్ళిపో" ఆల్బమ్ తిరగేస్తూ అంది పంకజం.

"అదేమిటమ్మగారూ! నేనేం చేశాననీ మీ ఆరోగ్యం కుదటబడేదాకా మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకొమ్మని అయ్యగారు చెప్పారు. మరి ఇప్పుడు తీసేస్తే మీరే బాధపడిపోతారు" సవినయంగా అంది మాణిక్యం.

"నేను బాధపడుతూంటే నువ్వూ మీ అయ్యగారూ ఏమీ సాయం చెయ్యనక్కర్లేదు. నా బాధలేవో నేను పడతాను.... అసలా మాటకొస్తే నాకే బాధా లేదు. నువ్విక్కడుంటేనే అన్ని బాధలూనూ.... మారుమాట్లాడకుండా ప్రొద్దునవచ్చి జీతం తీసుకొని వెళ్ళి తగలడు" ఉద్రేకంతో అంది పంకజం. ఆల్బమ్ గిరవాటేసి విసురుగా వెళ్ళి రేడియో ట్యూన్ చేసింది,

---

పనిమనిషైతే మటుకు పరువంలో

పకడ్బందీగా వుండదా?

అదితప్పా?

---

జనార్దనం ఆఫీసు నుంచి అప్పుడే ఇంటికి వచ్చాడు.

"ఆఁ! ఏమిటా ఆవేశం పాంజీ!" బ్రీఫ్‌కేస్ సోఫాలో పడేస్తూ అన్నాడు జనార్దనం. పంకజాన్ని ముద్దుగా "పాంజీ" అని పిలుస్తాడు జనార్దనం.

పంకజం పలుకలేదు.

"అసలే గుండె నీరసంగా వుంది. ఇంకా రెండు నెలలు పూర్తి విశ్రాంతి అవసరమన్నారు డాక్టర్లు." పంకజం భుజాల మీద మోచేతులు ఆనించి అన్నాడు జనార్దనం.

పంకజం విసురుగా లేచివెళ్ళి సోఫాలో కూర్చుని వారపత్రిక ముఖానికి అడ్డం పెట్టుకుంది. జనార్దనం రేడియో ఆపుజేశాడు.

"ఏమిటోయ్ చాలా చిరాగ్గా ఉన్నావు. ఎవరితోనైనా పోట్లాడావేమిటి" కోటుతీసి, బూట్లు విప్పుకుంటూ అన్నాడు జనార్దనం.

"అమ్మగారు నన్ను రేపట్నుంచి పని మానెయ్యమన్నారండీ" తల గోక్కుంటూ అంది మాణిక్యం.

జనార్దనానికి విషయం అర్థం కాలేదు. కొంచెంసేపు ఆలోచించాడు.

"ఊఁ! సరే.... నువ్వెళ్ళు"! మాణిక్యం వైపు చూసి అన్నాడు జనార్దనం.

రు. 5000-00 విలువగల బహుమతులు గెలవండి! ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 34 మొత్తముగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 1 | 16 | 13 | 4 |
| 11 | 6 | 7 | 10 |
| 8 | 9 | 12 | 5 |
| 14 | 3 | 2 | 15 |

మొదటి బహుమతి వాచీలు, కెమెరాలు, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ చీరె లేదా జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సగం ధరపై. ఇతరవాటితో వేరుగవున్న ఎంట్రీకు మొదటి బహుమతి. అదే రకంగా వున్నదానికి కన్సొలేషను బహుమతి ఇవ్వబడును. ఇది సేల్సు ప్రమోషను పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్దమైనది. ముగింపు తేదీ : 19-9-77

తెల్లకాగితముపై పదహారు గడులను నమూనాలో ఉన్న విధంగా తయారుచేసి 2(రెండు) నుండి 17 (పదిహేడు) వరకుగల అంకెలను ఒక అంకెను ఒక సారి మాత్రమే వాడి నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 38 (ముప్పది ఎనిమిది) రావలయును. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగునవి చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషనల్ టర్ లో ఉన్న పద్ధతి ప్రకారం బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొదటిగా అందిన ఎంట్రీకు రు. 101/- స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును.

GENEVA ELECTRONICS (WAJ)Post Box No. 9432, Delhi—110051.

వినికిడి సమస్యా



ఉచిత సలహాకు మరియు మీకు వున్న చెవుడు యొక్క రకాన్నిబట్టి అమర్చబడు సరికొత్త ఆర్ని-ఓటికాన్ ట్రాన్సిస్టరైజ్డ్ వినికిడి సాధనముల పని విధానమునకు దయచేసి మా డాక్టరు మరియు హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంట్‌ను సంప్రదించండి. వివిధ రకాల వినికిడి సాధనములు కలవు. వినికిడి సాధనము కొనుగోలు చేయువారికి మాత్రమే ఆడియో మీటరు టెస్టు ఉచితము.

మీ ఆర్డరును ఆయన ద్వారా బుక్ చేసుకొనవచ్చును.

సంప్రతింపు వేళలు : ఉ॥ 9 గం. నుంచి మ॥ 1 గం. వరకు<br>మ॥ 2 గం. నుంచి సా॥ 6 గం. వరకు } హోటల్స్‌వద్ద

(డీలర్లుయొక్క ఆవరణలలో సంప్రతింపు వేళలు వారియొక్క పనివేళల ప్రకారము)

ప్రతిచోట చివరి రోజున మ॥ 1 గం. వరకు మాత్రమే.

| | | |
|---|---|---|
| భీమవరం | శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసు ఎదుట | ఆగస్టు 10, 11 |
| ఏలూరు | మధులత లాడ్జి, ప్రభుత్వ హాస్పిటల్ రోడ్డు | ఆగస్టు 12, 13 |
| విజయవాడ | వెల్‌కం హోటల్, గాంధీనగర్ | ఆగస్టు 14, 15 |
| గుంటూరు | మెస్సర్స్ శ్రీనివాస ఎలక్ట్రానిక్స్. నెం-10, వెజిటబుల్ మార్కెట్ బిల్డింగ్, మునిసిపల్ ఆఫీసు ఎదుట | ఆగస్టు 16, 17 |
| ఒంగోలు | హోటల్ అభిలాష్, ట్రంక్ రోడ్ | ఆగస్టు 18, 19 |
| నెల్లూరు | రాఘవ విహార్, ట్రంక్ రోడ్ | ఆగస్టు 20, 21 |

**HEARING AID CENTRE,**
13/5, Sivagnanam Road, Pondy Bazaar,
T, NAGAR, MADRAS-600 017 Phone : 440575
H.O : post Box No. 9122, BOMBAY-400 025.

పంకజం వారపత్రికలో నుంచి ఓరగా చూసింది మాణిక్యం వైపు. మాణిక్యం పైట సరిజేసుకొని బయటకు నడిచింది.

కన్నా, మిన్నీ, పప్పీ ముగ్గురూ పరుగెత్తుకొచ్చి జనార్దనం పై కెక్కేశారు.... కన్నా జనార్ధనం కొడుకు.... కృష్ణ- మిన్నీ కృష్ణ చెల్లెలు జమున.... పప్పీ.... బొచ్చు కుక్క.

"కన్నా! భోజనాలు చేద్దురుగానీ పదండి నేను పెడతాను" జమునను ఎత్తుకొని డైనింగ్ హాల్లోకి నడిచాడు జనార్దనం.

"మీరేమీ చెయ్యనక్కర్లేదు. గుడ్డలు మార్చుకొని రండి. నేనే వడ్డిస్తాను" వారపత్రిక విసిరేసి జమునను అందుకుంటూ అంది పంకజం.

"ఎందుకు పాంజీ మాణిక్యాన్ని తరిమెయ్యడం! అదుంటే పిల్లలకి తినిపించి నిద్రబుచ్చి పొయ్యేదిగా" గుడ్డలు మార్చుకొనివచ్చి అన్నాడు జనార్దనం.

"అవును అదిఉంటే పిల్లలకేమి ఖర్మ. మీకూ వడ్డించేది....కబుర్లు చెబుతూ తినిపించేది....దాని చేతికూడు తప్పిపోయినందుకు మీకు బాధగా ఉన్నట్టుంది" గ్యాస్ పొయ్యి ముట్టిస్తూ అంది పంకజం..గుప్పున ముట్టుకుంది గ్యాస్.

"ఇదేమిటోయ్! క్రొత్త ధోరణి.... ఇదెప్పట్నుంచి!" నవ్వుతూ అన్నాడు జనార్దనం.

"సిగ్గుపడాల్సింది పోనిచ్చి.... ఇంకా నవ్వులు కూడానా.... దాని పెత్తనం ఇక సాగనివ్వను" ఆమ్లెట్ తిరగేస్తూ అంది పంకజం.... పెనం చర్రుమంది.

"పాంజీ! ఏమిటా మాటలు. నీకు పూర్తి ఆరోగ్యం చేకూరేదాకా మాణిక్యం లాంటి అన్ని పనులూ తెలిసిన మనిషి ఆసరాగా ఉండడం చాలా అవసరం.... అనుభవమున్న పని వాళ్ళను తీసెయ్యడమెందుకూ" నచ్చజెప్పాలనే అన్నాడు జనార్దనం.

"అవును దానికన్ని పనులూ తెలుసు. అన్నిటిలోనూ చాలా అనుభవం సంపాదించింది.... అందుకే దాన్ని తీసేస్తున్నాను" అన్నం వడ్డించింది పంకజం.

"నువ్వేమంటున్నావో నాకర్థం కావడం లేదు."

"మీకెందుకర్థమౌతుందీ? అది మాట్లాడినంత బాగా నేను మాట్లాడలేనుగా."

"పంకజం! ఇంత విపరీతంగా మాట్లాడుతున్నావెందుకీ రోజు. నీ కేమయింది."

"నాకింకా ఏమీ కాలేదు.... బుద్ధి ఇంకా మందగించలేదు. మతి ఉండే మాట్లాడుతున్నాను....నా మెదడు ఆలోచించడం ఇప్పుడిప్పుడే మొదలుపెట్టింది" రెండు

ముద్దులతోనే చేతులు కడిగేసింది పంకజం.

పిల్లలిదరూ ఎప్పుడో తిని పడక లెక్కేశారు. జనార్దనం, పంకజం వాదులాడుకోవడం వాళ్ళెప్పుడూ చూడలేదు. అందుకే భయపడ్డారు.

జనార్దనంకు అన్నం రుచించలేదు. పంకజం పడక గదిలో పడుకొని దిండులో తల దూర్చింది. జనార్దనం వెళ్ళి పంకజం తల నిమిరాడు.

"పాంజీ! ఏవేవో పిచ్చి ఆలోచనలు చేసి మనసు పాడు చేసుకోకు. హాయిగా నిద్రపో. నే జోకొడతాను" లాలనగా అన్నాడు

"మాణిక్యాన్ని మాత్రం ఇక పనిలోకి రానివ్వకండి నా కంతే కావాలి" జనార్దనం ఒడిలో వ్రాలి అంది పంకజం.

"నీ ఇష్ట ప్రకారమే కానీ.... సరేనా" జనార్దనం ఓదార్పుగా అన్నాడు.

పంకజం జనార్దనం ఒడిలో నిద్రపోయింది.

* * *

జనార్దనం పంకజాన్ని ప్రేమించి పెళ్ళి చేసుకోలేదు. పంకజం అందాన్ని చూసీ పెళ్ళి చేసుకోలేదు. కట్నమూ అట్టే తీసుకు రాలేదు పంకజం.

జనార్దనంకు తల్లిదండ్రులు పెళ్ళి కుదిర్చారు. సంప్రదాయమైన కుటుంబం. సభ్యతగల మనుష్యులు.... సంసారపక్షం పిల్ల" ఇవీ వాళ్ళు చెప్పిన అర్హతలు పెళ్ళి కుదిర్చినప్పుడు. జనార్దనం చక్కని సంస్కారి. అందుకే ఒప్పేసుకున్నాడు. పంకజం స్కూల్ ఫైనల్ ప్యాసయింది. పెళ్ళయ్యాక పత్రికలు చదివి లోకజ్ఞానం సంపాదించింది.

పంకజం పెళ్ళయి పదేళ్ళయింది. పదింతలు హోదా పెంచుకుంది.. పది మందిలో మెలగడం నేర్చుకుంది.

జనార్దనానికి ఏదో కంపెనీలో పని. మంచి జీతం...... క్వార్టర్సూ, కారూ, డ్రైవరూ, జవానూ అంతా ఉన్నారు. రిఫ్రిజిరేటరూ, ఫోనూ పెట్టుకున్నాడు. పంకజం తన అదృష్టానికి మురిసిపోయ్యింది.

మాణిక్యం అయిదో క్లాసు చదువుకుంది. జనార్దనం ఇంట్లో ఆరేళ్ళ నుంచి పని జేస్తుంది. అక్కడే సినిమా పత్రికలు తిరగేసి, సినిమాలకు తిరిగేసి ఫ్యాషన్లు నేర్చుకుంది. దాని మొగుడు జే. యి. క్రింద లస్కరు.

మాణిక్యానికీ, దాని మొగుడికి వాళ్ళ గుడిసెలో కొడికూస్తుంది. వాడికి జే. ఈ. ఇంట్లో, దీనికి జనార్దనం ఇంట్లో ప్రొద్దు గూకుతుంది. ఆదివారం అదీ వాడూ తప్పని సరిగా సినిమాకు వెళతారు.

పంకజం రెండు పురుళ్ళూ తల్లిగారింట్లో పోసుకుంది. పిల్లలిద్దరిన్నీ పసికందుల నుంచి పెంచింది మాణిక్యం. మూడో కాన్పు అబార్షన్ అయ్యింది. అప్పట్నించీ నలతగానే ఉంది. నీరసం హెచ్చుగా ఉంది. రక్తపోటు ఎక్కువగానూ, గుండె బలహీనంగానూ ఉందన్నారు డాక్టర్లు. పూర్తి విశ్రాంతి అవసరం కావడంతో పంకజం ఇంట్లో మాణిక్యమే అన్ని పనులూ చూసుకోవలసి వచ్చింది.

జనార్దనం ఇంటికి వచ్చిన అతిథి అభ్యాగతులకు అన్ని మర్యాదలూ చేస్తుంది మాణిక్యం. పిల్లలకు అన్నీ అమరుస్తుంది. జనార్దనానికీ, పంకజానికీ అన్ని సౌకర్యాలూ చూస్తుంది. రిఫ్రిజిరేటర్‌లో అన్నీ సర్దుతుంది. ఫోను మ్రోగితే ఎత్తుతుంది. సోఫాలు నీటుగా అమరుస్తుంది. చక్కగా ఇల్లు అలంకరిస్తుంది. తనూ చక్కగా అలంకరించుకొని కళకళలాడుతూ తిరుగుతుంటుంది.

మాణిక్యానికి పంకజం వయసే ఉంటుంది. కానీ దానికి పిల్లలులేరు. చూపుల్లోనూ, మాటల్లోనూ, కదలికలోనూ, అన్ని అవయవాల్లోనూ యౌవనం మిడిసిపడుతూంటుంది. కడుపునిండా కలిగింది తిని చీకూ చింతా లేకుండా గడప బట్టి ప్రౌఢత్వం రోజు రోజుకూ నునుపు దేరింది.

పంకజం ఆరునెలలనుంచి గమనిస్తోంది మాణిక్యాన్ని. దాన్ని ఒక కంట కనిపెడుతూనే ఉంది. ఈమధ్య అది మరీ బరి తెగించి పోయినట్టనిపించింది పంకజానికి. "ఆఁ! దాన్నని ఏం లాభం!....ఆయన గారికి బుద్ధి ఉండాలిగానీ" అనుకుంటుంది మనసులో.

"మాణిక్యం స్నానాల గదిలో సబ్బు పెట్టావా" "మాణిక్యం నా టవలు ఇలా తీసుకురా" "నా షేవింగ్ సెట్ కడిగి పెట్టూ" "మాణిక్యం వేడినీళ్ళు తోడావా స్నానానికి" "టిఫిన్ పెడతావా" "నా బూట్లు కాస్త తుడిచి పెట్టకూడదూ" "మాణిక్యం- మిన్నీ నా మీద పడుకొని నిద్రపోయింది.... తీసి పడుకోబెట్టూ" "మాణిక్యం! అమ్మగారిని ఏవీ పనులు చేయనియ్యవద్దు.... అన్ని పనులు నువ్వే చేసుకోవాలి."

"పాంజీ! మాణిక్యం ఇప్పుడన్ని పనులూ నేర్చుకుంది. నువ్వు ఇంక దిగులు పడనవసరంలేదు. హాయిగా విశ్రాంతి తీసుకో."

ఎన్నాళ్ళని ఓర్చుకోగలదు పంకజం. తన సౌభాగ్యాన్నంతా మాణిక్యం తుడిచిపెట్టుకొనిపోతుందని భయం పంకజానికి. అదంతా జనార్దనం తనకు రెస్టు ఇవ్వాలనే పేరిట మాణిక్యంతో పరాచికాలాడడానికి వేసుకొన్న ప్లానుగా తోస్తుంది పంకజానికి.

"అయ్యగారూ! మీ చేతిరుమాలు" "అయ్యగారూ! మీరు కాసేపు ఆగండి.... పిల్లలకు స్నానం చేయించాలి" "అయ్యగారూ! లైటు ఆర్పమన్నారా" "అమ్మగారూ! ఇవ్వాళ పెరుగు వడ చేస్తాను. అయ్యగారికి ఇష్టం" "అమ్మా! మీకు

డా॥ పి.వి.కె.రావ్. B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య, హస్తప్రయోగం. నరముల బలహీనత, అంగము చిన్నదగుట శీఘ్రస్ఖలనము- ఇక్ల నష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 100.

SUVARNA

ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P. o. Katrisarai (GAYA)

జాలిమ్ లోషన్

గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును

ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

APB/OCW/77

చప్పిడి పథ్యం పెట్టమన్నారు అయ్యగారు."

రోజు రోజుకూ పెరుగుతున్న మాణిక్యం అజమాయిషీ, జనార్దనం మాణిక్యంతో మాట్లాడేతీరూ పంకజాన్ని ఉడికించేస్తున్నాయి.

పంకజం ఆ రోజు పూర్తిగా సహనాన్ని కోల్పోయింది. ఆమె కోపం తారస్థాయి నందుకుంది.

"అమ్మగారూ! రేపు మీ పెండ్లిరోజు. క్రొత్త బట్టలు తెచ్చుకున్నారా మీకూ, అయ్యగారికీనీ" అంది మాణిక్యం.

"మా పెండ్లి రోజని నీ కెవరు చెప్పారు. ఆయన చెప్పారా" ఆదుర్దాగా అడిగింది పంకజం.

"లేదమ్మగారూ! రేపు నవంబరు ఒకటి గదండి! నాకా మాత్రం గుర్తు లేదనుకున్నారా"


మహిళలు-

ఉద్యోగం చేయకనే

డబ్బు సంపాదించే మార్గం


ఇంటింటికీ వెళ్ళి జాతీయ పొదుపు మొత్తాల గురించి తెలియజేసేందుకు విద్యావంతులు, చురుకుతనంగల మహిళలు కావాలి. మీకు ఇందులో ఆసక్తి ఉందా? ఈ వేళే మహిళా ప్రధాన్‌గా (మహిళా ఏజెంట్) చేరండి. ఇది సాంఘిక సేవతోపాటు లాభదాయకమైన ఉద్యోగం.

మీ ఇష్టం వచ్చినప్పుడు వారానికి కొద్ది గంటలసేపు పని చేయాలి. మీ స్వంత పనులకు ఏమీ ఆటంకం వుండదు.

పొదుపు మొత్తాల సేకరణ వలన మీకు మంచి కమిషన్ లభిస్తుంది. సేకరించిన దానిలో 4%. ఈ విధంగా కొందరు మహిళా ప్రధాన్‌లు ఇప్పటికే నెలకు రు. 1,000కి పైగా సంపాదిస్తున్నారు. ఇది మీకు సాధ్యమయిన పని.

వివరాలకు- నేషనల్ సేవింగ్స్ కమిషనర్, పో. బా. 96, నాగపూర్‌కు ఈవేళే వ్రాయండి.

నేషనల్
సేవింగ్స్
ఆర్గనైజేషన్



davp 77/82

"నీ కెందుకు గుర్తుండదూ.... రేపు నువ్వేగదా ఆయనకు అభ్యంగన స్నానం చేయించాల్సింది."

"అదేమిటమ్మగారూ! నన్నాడిపోసు కుంటారూ."

"నోర్ముయ్ నాకు తెలియదనుకుంటు న్నావా నాకు రెస్టు పేరిట మీరిద్దరూ ఆడే నాటకం."

"అయ్యగార్ని అంటే మీకు పాపాలు చుట్టుకుంటాయమ్మగారూ!" చెంపలు వేసు కుంటూ అంది మాణిక్యం.

"ఆయన్ను అంటే పాపాలు చుట్టుకుం టాయి. నిన్నంటే నరకానికి పోతాను. ఛీ....ఛీ.... సిగ్గులేకపోతేసరి."

"అలాంటి మాట అనకం డమ్మగారూ! ఎంతచెడ్డా మేమూ చీమూ, నెత్తురూ ఉన్న మనుషులమే.... గంజిపోసిన వాళ్ళకు ఎగ్గు తలపెట్టే వాళ్ళం కాము" అన్నది మాణిక్యం.

పంకజం స్వరం హెచ్చించింది. మాటలు పెంచింది. ఆవేశంలో ఏవేవో మాట్లాడేసింది మాణిక్యాన్ని చివరికి పనిలోనుంచి తీసివేయాలని నిర్ణయానికి వచ్చింది పంకజం.

* * *

"ఇదిగో నీకు రావాల్సిన జీతం తీసు కొని తిరిగి చూడకుండా వెళ్ళిపో" జీతం డబ్బు మాణిక్యంముందు పడేసి అంది పంకజం మరునాడు.

డబ్బు చేతిలోకి తీసుకుంటూ అంది మాణిక్యం "అయితే అదే మీ చివరి నిర్ణయ మన్నమాట."

"నా నిర్ణయమేకాదు! మీ అయ్యగారి నిర్ణయంకూడా అదే!" వాలు కుర్చీలో కూర్చుని ఇంటి కప్పుకేసి చూస్తూ అంది పంకజం.

"అమ్మగారూ! నిష్కారణంగా నన్ను పనిలోంచి తీసెయ్యడం మీకు న్యాయం కాదు" మెల్లిగా అంది మాణిక్యం.


ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను. ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు.

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)


"కారణమేమిటో నీకు తెలియదా! నా నోట చెప్పించాలని చూస్తున్నావా! నీకు సరే సిగ్గులేదు. నీకా కారణాలన్నీ చెప్ప డానికి నాకు సభ్యత ఉంది. నీ స్థితికి దిగ జారి నేను మాట్లాడలేను" కోపంగా అంది పంకజం.

"పోన్లెండి అమ్మగారు నాకు సభ్యత గురించి ఏమి తెలుసు. నాకు తెలిసిన కార ణాలేవో నేనే చెప్పిపోతాను" ధైర్యం తెచ్చుకొని అంది మాణిక్యం.

పంకజం దాని ధైర్యానికి విస్తుపో యింది. "మొదటి కారణం! మీకంటె నాకే మనుష్యులకి మర్యాద చెయ్యడం బాగా తెలుసు. అందుచేత ఇంటికి వచ్చిన వారిని నేనే ఎక్కువ ఆకర్షిస్తాను" అంది పంకజం.

"ఎవరు చెప్పారామాట!మావారేనా.." కుర్చీలో నిటారుగా కూర్చుని అంది పంకజం.

"లేదండీ! సామర్లకోట నుంచి వచ్చిన మీ పిన్ని.... బాబాయిగారూ.... స్టేషన్లో అన్నారు" పైకి చూస్తూ అంది మాణిక్యం.

పంకజం ఒంటిమీద తేళ్ళూ జెర్రులూ ప్రాకినట్టయింది "ఇక రెండో కారణం.. మీకు నేను చెప్పకూడదనుకోండి... నేను మీకంటే అందంగా ఉంటానంటారంతా.. అందుకని నేనంటే మీకు అసూయ" కాలి గోటితో నేలరాస్తూ అంది మాణిక్యం.

"ఛీ! ఛీ! ఈ మాట తప్పకుండా ఆయనే చెప్పివుంటారు" వాలు కుర్చీ లోంచి లేచి నిల్చుని అంది పంకజం.

"కాదండీ! ఆదినం మీతో కలిసి నన్ను సినిమాకు తీసుకొని వెళ్ళినరోజు.... కుర్ర కారువాళ్ళు వెనక నుంచి అంటుంటే విన్నాను" చీర కుచ్చిళ్ళు సర్దుకుంటూ అంది మాణిక్యం.

పంకజం నెత్తిమీద సుత్తితో బాదినట్ల యింది. "ఇక ముఖ్యంగా మూడో కారణం. ఆ:....నేను మీ కంటె మగవాణ్ణి ఎక్కువ తృప్తిపరుస్తానట. అదీ అసలైన కారణం" సూటిగా పంకజంవైపు చూస్తూ అంది మాణిక్యం.

"ఈ మాట ఖచ్చితంగా మావారే చెప్పి ఉంటారు" పండ్లు కొరుకుతూ మాణిక్యం మీదికి దూకుతూ అంది పంకజం.

"లేదు!........మీ డ్రైవర్ చెప్పాడు" కచ్చిగా, నిక్కచ్చిగా అనేసి విసురుగా వెళ్ళి పోయింది మాణిక్యం.

పంకజం గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి.

★



సాటి మనుషులు మన కీర్తి ప్రతిష్టలు చూసి గౌరవిస్తారు. భగవంతుడు మన శీల సంపద చూస్తాడు.

—పెయిన్

* * *

స్త్రీ హృదయం ఎప్పుడూ అనురాగంతో పూర్తిగా నిండి ఉండదు. ఏ మూలనో కొత్త పొగడ్తలకు, ప్రేమకు జాగా ఉంటుంది.

—హూవో

* * *

దేనినో ఒకదానిని ప్రేమించడమన్నది అందమైన అవసరం. అది మానవ సహజం కనుక జీవితంలో గొప్ప సుఖం ప్రేమలోనే కనిపిస్తుంది. —జెరోల్డు

* * *

భగవంతునికి తన సృష్టిలోని ఉత్తములు ఎవరో తెలుసు. అందుకే వారు జీవించి ఉన్నంత కాలం వారి గురించి పట్టించుకోడు, కనుకనే మంచివారికి కష్టాలొస్తాయి.

—మేరీ ఆస్టిన్

* * *

ఒకప్పుడు సమకూర్చుకున్న జ్ఞానం ఎప్పటి కైనా పనికివస్తుంది. దానికి పరిమితులు, పరి హద్దులు వుండవు. —టిండాల్

* * *

ప్రేమ ఆల్జీబ్రా లెక్కవంటిది. ఎన్ని అడుగులు వేసిన ఈక్వేషన్లో రెండు వైపుల నిలువ సమానంగా ఉంటుంది?

—ఎమర్సన్

* * *

తాము మాత్రమే ప్రేమించుకుంటున్నామని, తమదే ఆదర్శప్రేమని, ఇంతకు ముందెవరు తమవలె ప్రేమించుకోలేదని, ఇకముందు కూడా ఎవరూ అలా ప్రేమించుకోరని నమ్మి నప్పుడే అది నిజమైన ప్రేమ అవుతుంది.

—గెథే

సేకరణ : వై. ప్రసాద్